PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 09-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :37 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

### మేం అడిగిన సీట్లు ఇస్తారా..లేకపోతే: భాజపాకు మిత్రపక్షం వార్నింగ్



### సాయుధ దళాల మధ్య సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం: ఐఏఎఫ్ చీఫ్



భారతదేశ స్వదేశీ సామర్థ్యాలు, సాయుధ దళాల మధ్య ప్రభావవంతమైన సమన్వయానికి ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణ అని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ పేర్కొన్నారు.

# జోహో మెయిల్‌కు మారిన అమిత్ షా..

## ఈ-మెయిల్ ఐడీ ఇదే!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశీయ టెక్నాలజీని ప్రోత్సహించడంలో భాగంగా జోహో మెయిల్‌కు మారారు.



- ఆయన తన కొత్త ఈమెయిల్ చిరునామాను amitshah.bjp@zohomail.in అని ఎక్స్ వేదికగా ప్రకటించారు.
- ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఆత్మనిర్భర్' (స్వదేశీ) స్ఫూర్తిని, దేశీయ ఉత్పత్తులు, సేవలను వినియోగించాలన్న పిలుపును అనుసరించి మంత్రులు ఈ నిర్ణయం తీసుకుంటున్నారు.
- అశ్వినీ వైష్ణవ్ మరియు ధర్మేంద్ర ప్రధాన్ వంటి ఇతర కేంద్ర మంత్రులు కూడా స్వదేశీ టెక్నాలజీని ప్రోత్సహిస్తూ జోహో ప్లాట్‌ఫామ్ సేవలను వినియోగిస్తున్నారు.

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

- పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన



తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

### జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు పార్టీ అభ్యర్థిని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. వి.నవీన్ యాదవ్ పేరును ఏఐసీసీ బుధవారం రాత్రి అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. నవంబరు 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక జరగనుంది. గత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి గెలిచిన మాగంటి గోపీనాథ్ (62) మృతితో ఈ ఎన్నిక అనివార్యమైంది. నవీన్ యాదవ్ ఆ ఎన్నికల్లో ఎంఐఎం తరఫున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరి, తాజాగా టికెట్ దక్కించుకున్నారు.

## రెండో భార్యను దారుణంగా హతమార్చి..

ఆ ఫొటోలు మొదటి భార్యకు పంపి..

## లైఫ్ సర్టిఫికెట్ పేరిట.. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగికి టోకరా



## జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

- ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ




2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు.

ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. భారాస శ్రేణులకు కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం



## గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుడు మృతి.. 30 నిమిషాలు నిలిచిన రైలు..!



### గ్రూప్-1 అభ్యర్థులకు

## అండగా ఉంటాం

- ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు
- 2లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి
- గన్‌పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష






## స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు లైన్ క్లియర్ స్టే ఇవ్వటానికి నిరాకరించిన హైకోర్టు

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోపై హైకోర్టులో వాడివేడిగా వాదనలు జరిగాయి. విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు. ఈ క్రమంలోనే నోటిఫికేషన్? విడుదలకు సంబంధించి స్టే ఇవ్వలేం అని.. నోటిఫికేషన్ యథావిధిగా ఇచ్చుకోవచ్చు అని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. అక్టోబర్ 9వ తేదీన స్థానిక సంస్థలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ జీవోను వ్యతిరేకిస్తూ.. నోటిఫికేషన్ ఇవ్వొద్దు అంటూ పిటీషన్ల తరపు లాయర్లు హైకోర్టును కోరారు. వారి వాదనను తోసిపుచ్చిన హైకోర్టు.. నోటిఫికేషన్?తో సంబంధం లేదని.. నోటిఫికేషన్?పై స్టే ఇవ్వలేం అని స్పష్టం చేసింది.

# బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ.. ఇవాళ (అక్టోబర్ 08)

## హైకోర్టులో జీవో 9పై విచారణ.. తేలనున్న స్థానిక ఎన్నికల భవితవ్యం

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

పంచాయతీరాజ్ చట్టం 2018లో 285(ఏ)ను సవరించింది ఈ సవరణ బిల్లు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం పొంది ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్లో ఉన్నది

ఈ సవరణ గవర్నర్ ఆమోదం పొందకుండా జీవో ఇవ్వడం సరైనదేనా గతంలో ఇలా ఎప్పుడైనా జరిగిందా అలా అమలు చేయొచ్చా కోర్టు తీర్పులు ఏమైనా ఉన్నాయా ఉంటే వాటిని సమర్పించండి అని ఇప్పటికే అడ్వకేట్ జనరల్కు హైకోర్టు సూచించింది.తీర్పుపైనే అందరి దృష్టిహైకోర్టులో విచారణ కొనసాగుతున్నప్పటికీ రాష్ట్ర ఎన్నికల సంఘం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో షెడ్యూల్ను ప్రకటించింది. దీనిపై గత విచారణలోనే హైకోర్టు స్పష్టతనిచ్చింది. ఒకవేళ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించినప్పటికీ.. పిటిషన్లను విచారిస్తామని స్పష్టం చేసింది. అయితే, గురువారమే తొలి విడత నోటిఫికేషన్ రానుండడంతో ప్రధాన రాజకీయ పార్టీలు గ్రామస్థాయిలో అభ్యర్థుల కసరత్తు పూర్తి చేశాయి. ముఖ్యంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల ఖరారు ఇప్పటికే చాలావరకు కొలిక్కి వచ్చింది. చాలా చోట్ల నాయకులు టికెట్లు ఆశించేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించి, తుది జాబితాను సిద్ధం చేసుకున్నారు.ఒకవేళ హైకోర్టు జీవో 9ను నిలిపివేస్తే లేదా కొట్టివేస్తే, బీసీ రిజర్వేషన్ల శాతంలో మార్పులు తప్పనిసరి. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం కొత్తగా రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాల్సి వస్తుంది. దీని వల్ల ఇప్పటికే ఖరారైన స్థానాలు, అభ్యర్థుల విషయంలో సందిగ్ధత ఏర్పడే అవకాశం ఉంది. ఇందులో ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో మార్పులు లేకపోయినా బీసీ స్థానాల్లో జనరల్ రానుంది. వార్డుస్థాయిలో కూడా మార్పులు చేయాల్సి ఉంటుంది. మరోవైపు, ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు సమర్థిస్తే.. ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం నాటి హైకోర్టు విచారణపై రాష్ట్రవ్యాప్తంగా రాజకీయనాయకులు, అభ్యర్థులు,



ఓటర్లు దృష్టి సారించారు.గ్రీన్ సిగ్నల్ వస్తే చరిత్రాత్మకమే బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో నెగ్గితే అది చరిత్రాత్మకం కానున్నది. దేశం మొత్తానికి తెలంగాణ దారి చూపనున్నది. బీసీ రిజర్వేషన్ల విషయంలో చట్ట ప్రకారం, రాజ్యాంగం ప్రకారమే ముందుకు వెళ్లినట్లు ప్రభుత్వం చెబుతున్నది. అందుకు సంబంధించిన అన్ని రకాల బలమైన ఆధారాలను, నివేదికలను, జీవోలను సిద్ధం చేసుకున్నది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో మొత్తం పరిమితి 50 శాతం దాటిందని ప్రభుత్వం వాదించనున్నది.కృష్ణమూర్తి కేసు తీర్పులో ఎంపిరికల్ డేటా ఆధారంగా రిజర్వేషన్లను పెంచుకునే వెసులుబాటు ఉందని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తుచేయనున్నది. ఎస్టీల రిజర్వేషన్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేసి గవర్నర్కు పంపింది. గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపారు. అయితే, అది ఆమోదం పొందకముందే అప్పటి ప్రభుత్వం ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ల అమలుకు జీవో ఇచ్చిందని, ఇప్పుడు తాము కూడా ఆ ప్రకారమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకోసం జీవో ఇచ్చినట్లు తెలియజేసే అవకాశం ఉన్నది.

# ఎంపీఓ విజయ్ కుమార్ కు సిపిఐ నాయకులు సన్మానం

మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 8
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



చేర్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కే. విజయ్ కుమార్ ను బుధవారం సిపిఐ నాయకులు శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా చేర్యాల ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూన్నారని వారి సేవలను గుర్తించి మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) గా నియమించినట్లు తెలిపారు. వారు రాబోయే రోజుల్లో అంకితభావంతో పనిచేస్తూ మండల ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు. సన్మానించిన వారిలో జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, సిద్ధిరాం భద్రయ్య, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# సి. జె. ఐ. బి.ఆర్.గవాయ్ పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి...

– దళిత జర్నలిస్టుల పోరం డిమాండ్...

మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 7
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.

దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే – ఇక దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత జర్నలిస్టుల పోరం వ్యవస్థకులు కాశపోగు జాన్, రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఓ కేసు నిమిత్తమై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై భాద్యత గల అడ్వకేట్ తన వృత్తి కే కలంఖం కలిగేలా అనూహ్యంగా సనాతన ధర్మాన్ని కించపరుస్తున్నావంటూ చెప్పు చూపిస్తూ విసరడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తి తన సనాతన ధర్మం పై జస్టిస్ గవాయ్ ఏదైనా ఇబ్బంది కలిగించివుంటే చట్టప్రకారంగా కోర్టులోనే పిటిషన్ వేసి పోరాడాలే కానీ ఇలా మూర?ంగా తన సనాతన బుద్ధి తో చట్టాలను తుంగలో తొక్కుతూ,దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఈ విధంగా దాడికి పూనుకోవడం



సరికాదన్నారు. భారత న్యాయవ్యవస్థకే అవమానం అని అన్నారు.సుప్రీంకోర్టులో ఇంత జరిగినా కానీ మిగతా కేసు విషయంపై మీ వాదనలు వినిపించండి అంటూ లాయర్లకు సూచిస్తూ ఇలాంటివి నాపై ఏమాత్రం ప్రభావితం చేయవని చెప్పడం అంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ కి చట్టం పట్ల,విధి నిర్వహణ పై గొప్ప నిబద్ధత ఉంది అనేది స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఉన్నత న్యాయస్థానంలో నల్లకోర్టు ధరించి పని చేస్తున్న మీరు న్యాయవ్యవస్థనె గంగలో కలిపారని మీలాంటి వాళ్ళను కోర్ట్ మెట్లు ఎక్కే అర్హత కోల్పోయారని మీలాంటి వాళ్ళు సభ్యసమాజానికి చీడపురుగు లాంటి వారని విమర్శించారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే దాడికి పాల్పడిన వ్యక్తి ని కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం




మేకార్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు సిపిడిఓ ఉమారాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మాసం . కార్యక్రమం ఇందులో భాగంగా గర్భిణి, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, 0-5 సం పిల్లలని బరువు తీయడం వారిలో , పిల్లలను గుర్తించడం, 3-6 సం పిల్లలకి ప్రీ స్కూల్ విద్యపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అంజలి, అరవింద, అంగన్వాడి టీచర్లు, ఆయమ్మలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.




# హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లోను బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో



మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి
రాష్ట్ర 4వ మహాసభ అక్టోబర్ 2025 8.9 తేదీన ఈ మహాసభ కార్మిక సంక్షేమం వెల్ఫేర్ బోర్డు ప్రైవేట్ పురం చేయడం వల్ల కార్మికుల కస్టమర్ గురించి అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సభలో అమాలి కార్మికులకు రైతు కూలీలకు రైతన్న వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు కష్టాన్ని గుర్తించేందుకు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ జరపడం జరిగింది

# ఎంపీఓ విజయ్ కుమార్ కు సిపిఐ నాయకులు సన్మానం



మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 8
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.
చేర్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కే. విజయ్ కుమార్ ను బుధవారం సిపిఐ నాయకులు శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా చేర్యాల ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూన్నారని వారి సేవలను గుర్తించి మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) గా నియమించినట్లు తెలిపారు. వారు రాబోయే రోజుల్లో అంకితభావంతో పనిచేస్తూ మండల ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరారు. సన్మానించిన వారిలో జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనకయ్య, సిద్ధిరాం భద్రయ్య, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# 24 గంటల్లో 20 ఆపరేషన్లు

- వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో శస్త్ర చికిత్సలు
- వైద్యులకు సూపరింటెండెంట్ అభినందన



మేకార్తి దినపత్రిక అక్టోబర్ వేములవాడ
వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మరో సారి 24 గంటల్లో 20 వివిధ రకాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు వైద్యులు.
ఇందులో సాధారణ కాన్పులు 4, ఆపరేషన్ల ద్వారా 9, కంటి ఆపరేషన్లు 4, జనరల్ సర్జరీలు 2 , ఆర్థో ఆపరేషన్ ఒకటి ఉన్నాయి. ఆపరేషన్లు చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్లు సంధ్య, సోనీ, మాధవి ,పిల్లల వైద్యులు సుభాషిణి, చారి, రమణ, ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్,మత్తు వైద్యులు రాజశ్రీ, తిరుపతి, రవీందర్,కంటి వైద్యులు డాక్టర్ రత్నమాల, నర్సింగ్ ఆఫీసర్స్ ఝాన్సీ, జ్యోతి,అనసూయ, బ్లోసమ్ తో పాటు ఇందులో పాల్గొన్న ఇతర సిబ్బంది ని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య అభినందించారు. పేద ప్రజలకు రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అంకిత భావంతో అందించాలని తెలియజేశారు.

# కల్వర్టన్ ఢీకొన్న కారు: వ్యక్తులకు తీవ్రగాయాలు



ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని స్వయంభు వెంకటేశ్వర స్వామి దేవాలయంకి వెళ్లే మార్గంలోని కల్వర్టుని ఢీకొన్నకారు కల్వర్టుని ఢీకొనడంతో ముందు భాగం ధ్వంసమైంది. కారులో నలుగురు ప్రయాణిస్తుండగా ముందు భాగంలో కూర్చున్న డి మనోజ్ కుమార్ ఏ సతీష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి అక్కడ ఉన్నవారు 108 కు సమాచారం అందియ్యగా హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పైలెట్ కిషన్, ఈఎంటి ప్రశాంత్ వారిని మెరుగైన వైద్యం కొరకు సిద్దిపేటలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో చేర్చారు.

# సి. జె. ఐ. బి.ఆర్.గవాయ్ పై - దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి...

- దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ డిమాండ్...



మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 8
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.
దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే - ఇక దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఓ కేసు నిమిత్తమై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై భాధ్యత గల అడ్వకేట్ తన వృత్తి కే కలంఖం కలిగేలా అనూహ్యంగా సనాతన ధర్మాన్ని కించపరుస్తున్నావంటూ చెప్పు చూపిస్తూ విసరడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తి తన సనాతన ధర్మం పై జస్టిస్ గవాయ్ ఏదైనా ఇబ్బంది కలిగించివుంటే చట్టప్రకారంగా కోర్టులోనే పిటిషన్ వేసి పోరాడాలే కానీ ఇలా మూర?ంగా తన సనాతన బుద్ధి తో చట్టాలను తుంగలో తొక్కుతూ,దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై ఈ విధంగా దాడికి పూనుకోవడం సరికాదన్నారు. భారత న్యాయవ్యవస్థకే అవమానం అని అన్నారు.సుప్రీంకోర్టులో ఇంత జరిగినా కానీ మిగతా కేసు విషయంపై మీ వాదనలు వినిపించండి అంటూ లాయర్లకు సూచిస్తూ ఇలాంటివి నాపై ఏమాత్రం ప్రభావితం చేయవని చెప్పడం అంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ కి చట్టం పట్ల,విధి నిర్వహణ పై గొప్ప నిబద్ధత ఉంది అనేది స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఉన్నత న్యాయస్థానంలో నల్లకోర్టు ధరించి పని చేస్తున్న మీరు న్యాయవ్యవస్థనె గంగలో కలిపారని మీలాంటి వాళ్ళను కోర్ట్ మెట్లు ఎక్కే అర్హత కోల్పోయారని మీలాంటి వాళ్ళు సభ్యసమాజానికి చీడపురుగు లాంటి వారని విమర్శించారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే దాడికి పాల్పడిన వ్యక్తి ని కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- సమాచార హక్కు చట్టం అమలుపై పీఐఓ, ఏపీఐఓలకు అవగాహన

మేకార్తి దినపత్రిక అక్టోబర్ -08 సిరిసిల్ల
సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆయా శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది? చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలియజేశారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగుల విధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసు కోవచ్చని స్పష్టం




చేశారు. దేశ భద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి వివరాలు ఉండాలని తెలిపారు. ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో వారికి సమాధానం ఇవ్వాలని సూచించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సమాచారం ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం అంతా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్
హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో జరిగిన పత్రికేయుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అని కనీస జ్ఞానం లేకుండా సోయి మరిచిపోయి ఆవేశంతో ఊగిపోతూ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన ముస్తాబాద్ మండల ఎం ఆర్ పిఎస్ అధ్యక్షులు కొమ్మెట రాజన్న మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే



విధంగా దళితులనే గౌరవం లేకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వాక్యాలు సరికాదని యావత్ మాదిగ జాతిని కించపరిచేలా మాట్లాడిన పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ముస్తాబాద్ మండల ఎంఆర్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలి చెప్పకుంటే పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మాదిగలకు డబ్బులు పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభా

# ఫలించిన ఉద్యమం - క్షమాపణలు చెప్పిన పొన్నం

- మంద కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగా క్షమాపణలు చెప్పిన పొన్నం ప్రభాకర్

మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 8
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.
మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరిగిన ఆత్మగౌరవ ఉద్యమ ఫలితంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ






మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కి క్షమాపణలు చెప్పడం జరిగింది.మంద కృష్ణ మాదిగ ఒకవైపు పోరాటం చేస్తూనే మరోవైపు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో ఫోన్ లో ఈ విషయం గురించి సిరియస్ గా మాట్లాడడం జరిగింది.ఫలితంగా మహేష్ కుమార్ గౌడ్ ఇరువురు మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడడం జరిగింది. పొన్నం ప్రభాకర్ లక్ష్మణ్ కుమార్ కి మీడియా ముఖంగా క్షమాపణలు చెప్పడం జరిగింది. మందకృష్ణ మాదిగ ఆత్మ గౌరవ విషయంలో రాజీ పడే ప్రసక్తి ఉండదని, అన్నిటికన్నా ఆత్మగౌరమే మాకు ముఖ్యమని నిన్ననే ప్రకటించడం జరిగింది. మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరూ మాట్లాడిన జాతి సహించదని హెచ్చరిస్తున్నాం

# భారతీయ విద్యార్థులు రాకుండా ట్రంప్ మరో రూల్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి
భారతీయ విద్యార్థులు అమెరికాకు వచ్చేందుకు అవకాశాల్ని తగ్గించేందుకు ట్రంప్ మరో నిర్ణయం తీసుకున్నారు. అమెరికా యూనివర్సిటీల్లో అంతర్జాతీయ విద్యార్థుల సీట్లకు కఠిన పరిమితులు విధిస్తూ మెమో జారీ చేశారు. ఒక యూనివర్సిటీలో అంతర్జాతీయ అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు 15 శాతం మాత్రమే ఉండాలని, వాటిలో ఒకే దేశానికి చెందిన వారు 5 శాతం మాత్రమే అనుమతించాలని కొత్తగా మెమో జారీ చేశారు. ఇది భారత విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది. యూఎస్‌లో ప్రస్తుతం 10 లక్షల మంది పైగా భారతీయ విద్యార్థులు ఉన్నారు. వీరిలో 70 శాతం మంది అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లోనే ఉన్నారు.ఇతర షరతులు కూడా పెట్టారు. ఐదేళ్లకు ట్యూషన్ ఫీజులు ఫ్రీజ్ చేయాలి. రేస్, జెండర్ ఆధారంగా అడ్మిషన్లు, నియామకాలు చేయకూడదు. అంతర్జాతీయ విద్యార్థులు అమెరికన్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నారా లేదా అన్నది పరీక్షించాలి. అలాగే డిసిప్లినరీ రికార్డులు ఫెడరల్ ఏజెన్సీలతో షేర్ చేయాలి. యూనివర్సిటీలు ఈ షరతులకు అంగీకరిస్తే ఫెడరల్ ఫండింగ్‌కు ప్రాధాన్యత లభిస్తుంది. తిరస్కరిస్తే ఫండింగ్ కట్ అవుతుంది.



యూఎస్‌లో అంతర్జాతీయ

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి

**- గ్రేడ్ ఏ రకానికి రూ.2389**
**- కామన్ రకానికి రూ.2369**
**- ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి

వరి ధాన్యం కొనుగోళ్లకు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్(2025-26) ధాన్యం కొనుగోళ్ల సన్నాహక సమావేశం వివిధ శాఖల అధికారులు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా, డీసీఎం ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా షామియానా, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. ధాన్యం సేకరణలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కీలకమని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించిన ధాన్యానికి టోకెన్లు జారీ చేసి, రైతుల నుంచి సేకరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని, ట్యాబ్ ఎంట్రీలో రైతుల భూమి సర్వే నంబర్, ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు? బ్యాంక్ ఖాతా వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతుల బ్యాంకుల ఖాతాల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ధాన్యం తరలింపు, దించుకోవడంలో ముందస్తుగా వసతులు కల్పించాలని సూచించారు.





**ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభం**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లా లో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వెల్లడించారు. ధాన్యాన్ని సేకరించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, ఐకేపీ ఆధ్వర్యంలో 144, వివిధ శాఖల ఆధ్వర్యంలో 12 కేంద్రాలు, మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**అందుబాటులో పరికరాలు**

జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు. టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు డిజిటల్ కాలిపర్స్, అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. గన్ని సంచులు, ధాన్యం తరలింపు, రైస్ మిల్లుల్లో ధాన్యం దించుకోవడంలో ఇబ్బందులు తొలగించాలని కోరారు. సమీక్షలో డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ ఆర్టీసీలో డ్రైవర్, శ్రామిక్ పోస్టులు.రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీ ఎస్ఆర్ టిసి)లో డ్రైవర్, శ్రామిక్ పోస్టుల భర్తీకి ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఎస్సీ అభ్యర్థులు వర్గీకరణ (గ్రేడ్ 1,2,3) ప్రకారం కొత్త ఫార్మాట్లో కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ చైర్మన్ వీవీ శ్రీనివాసరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. కొత్త సర్టిఫికెట్ అందుబాటులో లేకపోతే..తాత్కాలికంగా పాత ధ్రువీకరణ పత్రాన్ని అప్ లోడ్ చేసి.. ధ్రువపత్రాల పరిశీలన సమయంలో మాత్రం తప్పనిసరిగా కొత్త ఫార్మాట్లో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఆర్టీసీలో మొత్తం భర్తీ చేయనున్న ఉద్యోగాల సంఖ్య 1,743 కాగా.. ఇందులో డ్రైవర్ కొలువులు 1,000, శ్రామిక్ పోస్టులు 743 ఉన్నాయి. అక్టోబరు 8వ తేదీ నుంచి 28 వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి www.tgprb.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుల్ని ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. గతంలో ఆర్టీసీనే తమ సంస్థలో ఉద్యోగాల్ని భర్తీ చేసేది. ఈ సారి డ్రైవర్, శ్రామిక్ పోస్టుల భర్తీని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుకు అప్పగించారు. డ్రైవర్ పోస్టులకు 22 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వరకు.. శ్రామిక్ ఉద్యోగాలకు 18 నుంచి 30 సంవత్సరాల వరకు వయోపరిమితి ఉంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు ఐదేళ్లు.. ఎక్స్ సర్వీస్‌మెన్‌కు మూడేళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుంది.

# టీఆర్పీ పార్టీలో చేరిన జనగామ జిల్లాకు చెందిన వివిధ పార్టీల నాయకులు

**- కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు శ్రీ తీన్మార్ మల్లన్న**
**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా మహిళా నాయకురాలు చెరుకూరి మౌనిక మరియు జిల్లా నాయకులు మంద దిలీప్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

జనగామ జిల్లాకు చెందిన వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు తీన్మార్ మల్లన్న సమక్షంలో టీఆర్పీ పార్టీలో చేరారు. కొత్తగా చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి మల్లన్న ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పార్టీ ప్రకటించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తోందని,వివిధ జిల్లాల నుండి అనేక మంది పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. నూతనంగా పార్టీ లో చేరిన వారు కుమార్, బోడ భాస్కర్, గాడిపెల్లి యాకన్నా, ముక్క విష్ణు, వాల్లాలా భాను చందర్, దాసరి సంధ్యా రాణి, భూక్యా విజయ, ఎర్ర సంపత్, మహమ్మద్ రిజ్వాన్, మహేష్ మరియు తదితరులు పార్టీలో చేరారు.







## మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా

## రాధిక జైస్వాల్, కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికర సంస్థ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

మనిషి మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం తన హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా అని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి (సీనియర్ సివిల్ జడ్జి) రాధిక జైస్వాల్ గారు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని" పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు శ్రీ.డా.ప్రవీణ్, ఎస్సై శ్రీ.రాహుల్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.చింతోజు భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి.పద్మావతి మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## దళారుల ఆశ్రమిస్తున్న రైతులు

**- వరి ధాన్యం కొనుగోలు చేయక ఆందోళన పడుతున్న రైతులు**



మేకార్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్

వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయలేక పోవడంతో రైతులు మండలంలో దళారుల ఆశ్రమించి వడ్లను అమ్ముతున్నారు. ఓ పక్క వర్షాలు కురవడం వలన ఇబ్బందులకు గురైతున్న రైతన్నలు రైస్ మిల్ లో అమ్ముతున్న రైతులు తక్కువ రేటుకు అమ్ముతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అమ్ముకున్నట్లు రైతులు చెప్తున్నారు. ప్రభుత్వాలు ఇప్పటివరకు కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేకపోయారు. ధాన్యం నిలువ చేయడానికి కూడా కాళీ స్థలం లేక ఇబ్బందులు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు వరి కోతలు కోసి బాగా పదిహేను రోజులు అవుతున్న ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్టు ఎవరిస్తున్నారు. రైతులు అంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మండలంలో అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాల స్థలాలు శుభ్రం చేసి ధాన్యం నిలువ చేసే విధంగా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు

## విద్యార్థి మృతి తల్లిదండ్రులకు తీరని లోటు

మే కార్తి దినపత్రిక అక్టోబర్ 8
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



హుస్నాబాద్ మండలం జిల్లెల్ల గడ్డ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 8 వ తరగతి విద్యార్థి సానాదుల వివేక్ మృతి చెందిన తల్లిదండ్రులకు తీరనిలోటని ఈ సందర్భంగా DWJS జిల్లా అధ్యక్షులు రాజలింగం మాట్లాడుతూ కారిడార్ లోని ఆడుకొనుచుండగా మెడకు తాడు బిగించుకుని అనుమాదాస్పతి లో మృతి చెందాడని తెలిపారు. ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయారు. ఇలాంటి ఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు బిగించాలని కోరారు.

ఈ మృతిపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ జె ఎస్ ప్రధాన కార్యదర్శి మంద జనార్ధన్, పి ఆర్ ఓ ఎర్ర నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ సీట్ సాధించిన శ్రావణి..



మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 8
జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రగతి విద్యా నిలయంలో పదవ తరగతి వరకు విద్యనభ్యసించిన తీగారం గ్రామానికి చెందిన పోగు శ్రావణి ఎంబిబిఎస్ లో సీటు సాధించిందని ప్రగతి విద్యా నిలయం ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు తెలియజేశారు. శ్రావణి మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలిచిందని, పాఠశాల స్థాయిలో అందించిన బేసిక్స్ ఆమె ఎదుగుదలకు ఉపయోగపడ్డాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమెకు ఎంబిబిఎస్ లో సీటు రావడం పట్ల గ్రామస్తులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి



సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామి వారి రథోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు
స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని విప్ వేడుకొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య



ఎల్లారెడ్డిపేట పట్టణ కేంద్రానికి చెందిన కస్తూరి పెంటయ్య చిన్న కుమారుని వివాహ వేడుకలకు సాధు వెంకట్ రెడ్డి ఫంక్షన్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న గారు.. మరియు ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పందిర్ల పరశురాములగౌడ్, హాసన్, దేవరాజ్,అనిల్ దేవేందర్, ప్రమోద్, మధు తదితరులు

## ప్రధాన నరేంద్ర మోడీ

మేకార్తి దినపత్రిక



ప్రభుత్వ పదవి లో 24 ఏళ్ళు పూర్తి చేసుకుని 25 వ ఏట అడుగు పెట్టిన ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జీ ...ఇదే 7 వ తారీకు అక్టోబర్ 2001 వ సంవత్సరం గుజరాత్ ముఖ్యమంత్రి గా బాధ్యత తీసుకుని 13 ఏళ్లు పని చేసాడు,, 11 సంవత్సరాలుగా ప్రధానిగా కొనసాగుతూ ఉన్నాడు ప్రధాని గా ఉన్నాడు.ప్రపంచ దేశాలతో జై భారత్ అనిపిస్తున్నాడు మన ప్రియతమా మోడీజీ

## కాంగ్రెస్ సర్కార్ పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

**- "చలో బస్ భవన్"**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

రేతిఫైల్ నుండి బస్ భవన్ కు వరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్ ప్రయాణం చేయనున్నారు.(మాజీ మంత్రులు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు వివిధ ప్రాంతాల నుంచి బస్సుల్లో బస్ భవన్ చేరుకుంటారు) తేదీ: (09-10-2025) సమయం: ఉదయం 9:00 గం.లకు

# 'కింగ్ 100' షురూ



అగ్ర కథానాయకుడు నాగార్జున కెరీర్‌లో మైలురాయిలాంటి వందో చిత్రం షురూ అయ్యింది. సోమవారం పూజా కార్యక్రమాలతో చిత్రాన్ని లాంచనంగా ప్రారంభించారు. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కిన ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ నిర్మిస్తోంది. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ చిత్రంలో నాగార్జున కనిపించే విధానం కొత్తగా ఉంటుందని సమాచారం. మిగిలిన నటీనటులు, సాంకేతిక బృందం వివరాల్ని త్వరలోనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# దీపికకు పరోక్షంగా సపోర్ట్ చేసిన త్రిప్తి డిమ్రీ





వరుస ప్రాజెక్ట్‌ల నుంచి దీపికా పదుకొణెను తొలగించడం ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆమెపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇక ప్రభాస్-సందీప్ వంగా కాంబోలో రానున్న 'స్పిరిట్'లో మొదట దీపికను అనుకొని అనంతరం ఆమె స్థానంలోకి త్రిప్తి డిమ్రీని ఎంపిక చేశారు. దీంతో వీరిద్దరి మధ్య గ్యాప్ వచ్చిందని వార్తలు వచ్చాయి. తాజాగా వీటికి త్రిప్తి చెక్ పెట్టారు.సోషల్ మీడియాలో ఒక యూజర్ దీపిక అంకితభావాన్ని తెలుపుతూ ఓ పోస్ట్ పెట్టారు. 'రామ్ లీల'లో ఆమె ఓ పాట కోసం ఎంతో కష్టపడ్డారని 30 కేజీల బరువు ఉన్న లెహెంగా ధరించి డ్యాన్స్ చేశారని ఆ యూజర్ రాసుకొచ్చారు. తన కాలికి రక్తం వస్తున్నప్పటికీ ఆమె ఆపకుండా నృత్యం చేశారని తెలిపారు. ఈ పోస్ట్‌ను త్రిప్తి లైక్ చేశారు. దీంతో దీపికకు త్రిప్తి మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందంటూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు.

కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్.. నేను దర్శకత్వం వహించడం లేదు: స్పష్టతనిచ్చిన దర్శకుడు ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి కాగా, ఈ సినిమాకు సంబంధించి ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొదట ఇందులో దీపికను తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. తర్వాత ఆమె స్థానంలో త్రిప్తి ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు.



# యశ్.. సైన్స్ ఫిక్షన్?

కథానాయకుడు యశ్ చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలున్నాయి. వాటిలో 'రామాయణ' తొలి భాగం చిత్రీకరణ ఇప్పటికే పూర్తి కాగా.. 'టాక్సిక్' ముగింపు దశ చిత్రీకరణలో ఉంది. అయితే వీటి తర్వాత ఆయన చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా తేలలేదు. ప్రముఖ తమిళ దర్శకుడు 'సర్దార్' ఫేమ్ పీఎస్ మిత్రన్ ఓ కథ వినిపించినట్లు గతంలో వార్తలు వినిపించినా.. ఆ తర్వాత దాని విషయంలో ఏ పురోగతి కనిపించలేదు. అయితే ప్రస్తుతం ఈ సినిమా విషయమై మళ్లీ చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. మిత్రన్ సిద్ధం చేసిన సైన్స్ ఫిక్షన్ కథపై యశ్ సానుకూలంగా స్పందించారని సమాచారం. అన్నీ అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే ఈ ప్రాజెక్ట్ కార్యరూపంలోకి వచ్చే అవకాశముంది. మిత్రన్ ప్రస్తుతం కార్తితో 'సర్దార్ 2'ను తెరకెక్కిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సీక్వెల్ వచ్చే ఏడాది ఆరంభంలో తెరపైకి వచ్చే అవకాశముంది.




# బద్రీనాథ్‌లో రజనీకాంత్

చిత్రీకరణలతో ఎప్పుడూ తీరిక లేకుండా గడిపే అగ్రహీరో రజనీకాంత్.. అప్పుడప్పుడూ సినిమాల షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి ఆధ్యాత్మిక యాత్రకి వెళుతుంటారనే సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మరోసారి హిమాలయాల పర్యటనకి వెళ్లారు. ఇందులో భాగంగానే మొదటగా ఆయన రిషికేశ్‌లోని స్వామి దయానంద ఆశ్రమానికి వెళ్లి.. తన గురు సుధానంద సరస్వతి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. అనంతరం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుతం వీటికి సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

# యాక్షన్ అవతారం



ప్రముఖ నటుడు అర్జున్ సర్జా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సీతా పయనం'. ఐశ్వర్య అర్జున్, నిరంజన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. శ్రీరామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మిస్తోంది. సత్యరాజ్, ప్రకాశ్‌రాజ్, కోవై సరళ, అర్జున్, ధృవ సర్జా ఇతర కీలక పాత్రల్ని పోషిస్తున్నారు. ధృవ సర్జా పుట్టినరోజు సందర్భంగా సినిమాలోని ఆయన లుక్‌ని సోమవారం విడుదల చేశారు. "శక్తిమంతమైన కథ, పాత్రలతో రూపొందుతున్న చిత్రమిది. ధృవ సర్జా యాక్షన్ అవతారం అందరినీ ఆకట్టుకుంటుంది. ఆయన, అర్జున్ పాత్రలు సినిమాకి కీలకం. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకి మంచి స్పందన లభించింది. త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ"ని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: జి.బాలమురుగన్, కూర్పు: అయూబ్‌ఖాన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: అనూప్ రూబెన్స్.



# రూ.60 కోట్ల చీటింగ్ కేసు.. శిల్పాశెట్టిని ప్రశ్నించిన పోలీసులు

ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి.ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.



# 11 రోజులు..

## రూ.308 కోట్లు.. 'ఓజీ' రికార్డు

పవన్ కల్యాణ్ అభిమానులు ఊహించినట్టే 'ఓజీ' కలెక్షన్లలో రికార్డు సృష్టించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ అత్యధిక వసూళ్లు (గ్రాస్) సాధించిన తెలుగు సినిమాగా నిలిచింది. సెప్టెంబరు 25న విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో రూ.308 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. 'రూల్స్ లేవు. చట్టాలు లేవు. గంభీర 'లా' మాత్రమే ఉంది. ఇతడే ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్' అంటూ చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎక్స్‌లో సినిమా వసూళ్ల వివరాలు ప్రకటించింది.విడుదల రోజే 'ఓజీ' రూ.154 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే. తొలిరోజు ఈ స్థాయి కలెక్షన్లు పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే రికార్డు. దాదాపు రూ.300 కోట్ల కలెక్షన్లతో వెంకటేశ్ – అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' ఇప్పటివరకు ఈ ఏడాదిలో టాప్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఫుల్‌రన్ కలెక్షన్లను 'ఓజీ' 11 రోజుల్లోనే అధిగమించింది. వీరాభిమాని దర్శకుడై సినిమా చేస్తే ఎలా ఉంటుందో సుజీత్ 'ఓజీ'తో చూపించారు. ఓజస్ గంభీరగా పవన్‌ను తెరపై స్టైలిష్‌గా ఆవిష్కరించారు. ఈ సినిమా, దాని విజయం కేవలం ట్రైలర్ లాంటివన్న సుజీత్.. భవిష్యత్తులో దానికి రెట్టింపు సందడి ఉంటుందని ప్రీక్వెల్, సీక్వెల్‌ని ఖరారు చేశారు. ప్రీక్వెల్‌లో అకీరా నందన్ (పవన్ తనయుడు) ఉంటాడా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. ఇప్పుడే చెబితే థ్రిల్ ఉండదన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com